ఎట్టకేలకు భద్రాద్రి డీడబ్ల్యూవో పోస్టు భర్తీ

జిల్లా సంక్షేమ అధికారిణిగా స్వర్ణలత లెనీనా

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 15 (నమస్తేతెలంగాణ): నెల రోజుల తర్వాత జిల్లా డీడబ్ల్యూవో పోస్టును ఉన్నతాధికారులు భర్తీ చేశారు. గత నెల 13 తేదీన భద్రాద్రి నుంచి ఇద్దరు సీడీపీవోలకు డీడబ్ల్యూవోలుగా పదోన్నతులు వచ్చిన సంగతి తెలిసిందే. పదోన్నతులు వచ్చిన రోజే వారికి జిల్లాలను కేటాయించారు. కొన్ని కారణాల వల్ల పదోన్నతులు వచ్చిన అధికారిణులు వారికి కేటాయించిన స్థానాల్లో జాయిన్ కాకపోవడంతో ఇద్దరు ఆర్డర్లు పెండింగ్‌లో పెట్టి మిగతా వారికి ఆర్డర్లు ఇచ్చారు. నెల రోజులు అయినా వారికి పోస్టింగ్‌లు ఇవ్వక పోవడాన్ని నమస్తే తెలంగాణ పత్రికలో వరుస కథనాలు రాయడంతో స్పందించిన ఉన్నతాధికారులు వాళ్లిద్దరికీ పోస్టింగ్‌లు ఇస్తూ ఆర్డర్‌లు జారీ చేశారు. లెనీనాకు భద్రాద్రి జిల్లాకు ఇవ్వగా, ప్రమీలకు కామారెడ్డి జిల్ల పోస్టును కేటాయించారు.

నవోదయలో 9, 11 తరగతుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, అక్టోబర్ 15: జవహర్ నవోదయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 9, 11 తరగతుల ప్రవేశానికి జరిగే పరీక్ష కోసం దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీ వరకకు పొడిగించినట్లు బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎస్ఆర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ స్కూల్, సారపాక, 9866283566, 8142652005లను సంప్రదించాలని కోరారు.

అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న లైబ్రేరియన్

భద్రాచలం, అక్టోబర్ 15: మాజీ రాష్ట్రపతి, భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలు భద్రాచలం శాఖాగ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. గ్రంథ పాలకుడు జానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బిర్రు సుధాకర్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అబ్దుల్ కలాం సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రకాశ్, సురేంద్ర, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలి

టేకులపల్లి, అక్టోబర్ 15: కోయగూడెం ఉపరితల గని ఓబిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల చెల్లింపులో సింగరేణి ఇచ్చిన పండుగ బోనస్ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు సీఐ సురేశ్‌కుమార్‌కు మంగళవారం సీఐ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. లక్కినేని సురేందర్‌రావు, డి.ప్రసాద్, ధర్మపురి వీరబ్రహ్మ చారి, సుందర్, కల్తి వెంకటేశ్వర్లు, భూక్యా దళ్‌సింగ్, మాలోత్ శివ పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
W.P.No15535 of 2024
Between :
Samba Purnachander Rao S/o Late Venkatesham ...Petitioner
AND
The State of Telangana Rep.by its Principal Secretary, Energy Department Secretariat, Hyderabad & 4 Others
Respondent No.5: Valladasu Raghavulu S/o. Bhushanam, Occ : Business,R/o. Viswanadha Colony, Kothagudem Town and mandal, Bhadradri Kothagudem District. ...Respondents
NOTICE
That the above named petitioner filed WP.No. 15535/2024 against the respondent No.5. i.e. Valladasu Raghavulu, the Writ petition is posted on 25-10-2024 for your appearance, therefore, you are hereby informed to appear before the above said court on 25-10-2024 at 10.30 AM, either in person or through your counsel, else matter will be heard in your absence
// By order of the Hon'ble High Court//
R.R.KALYAN, Advocate,
H.No.8-84, Road No.3, Goutham Nagar, Dilsukhnagar, Hyderabad, cell : 9492050242

ప్రకటన
ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, భద్రాచలం బ్రాంచ్ వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని కుమ్మరికుంట్ల శ్రీనివాసరావు S/o. రామ్మూర్తి, వయస్సు :42సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇ.నెం. 17-1-75, KSP Road, పాల్వంచ, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతర ములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రార్, ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన పాత పాల్వంచ యందు నేను మీకు విక్రయించిన సర్వే నెం. 12 మింజుమలే, ఇంటి నెంబర్ 3-3-51 (Part),డాక్యుమెంట్‌నెం.:4720/2023, సంబంధించి కట్టడములు శిధిలమై ప్రస్తుతము ఖాళీ నివేశన స్థలముగా యున్న ఆస్తి మొత్తం వైశాల్యం 200.00 చ॥గ॥ /167.22 చ॥మీ॥ సదరు ఆస్తికి హద్దులు:తూర్పు:లోగాని లక్ష్మీనర్సయ్య గారి స్థలము, పడమర :రోడ్, ఉత్తరం:సరికొండ మధురిమ కి ఈ రోజు నేను దఖలు పర్చిన ఇదే ఇంటి నెంబర్ తాలూకు స్థలం,దక్షిణము :ముళ్ళపాటి శ్రీకాంత్ గారు ఈ రోజు ఖరీదు చేసుకొని రిజిస్టరు ఇదే ఇంటి నెంబర్ తాలూకు స్థలం.
పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

పేరు మార్పు
★నేను అనగా తెల్లమల్ల సునిత D/o. గూడపాటి సుందర్ రావు అను నేను నా పేరును ఇకముందు గూడపాటి సునిత D/o. గూడపాటి సుందర్‌రావు గా మార్చుకుంటున్నాను. కావున గమనించగలరు. ఇట్లు :గూడపాటి సునిత W/o. తెల్లమల్ల జాన్సన్ జేసుదాస్, R/o. ఇ.నెం.10-2-176, రామటాకీస్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-507101.
KMM
★నేను అనగా రెవరెండ్. తెల్లమల్ల జాన్సన్ జేసుదాస్, S/o. తెల్లమల్ల జయశేఖర్ అను నేను నా పేరును ఇకముందు తెల్లమల్ల జాన్సన్ జేసుదాస్ S/o. తెల్లమల్ల జయశేఖర్ గా మార్చుకుంటున్నాను. కావున గమనించగలరు. ఇట్లు : తెల్లమల్ల జాన్సన్ జేసుదాస్ S/o. తెల్లమల్ల జయశేఖర్, R/o. ఇ.నెం.10-2-176, రామటాకీస్, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా-507101.
KMM

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL : 2022 - TS04UE 2282, 2). APE AUTO DX BS VI; MODEL:2022 - TS04UD 9068, 3). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL:2023 - TS04UE 4245, 4). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 5980, 5). BAJAJ CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 4778, 6). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL: 2023 - TS04UE 3925, 7). BAJAJ RE CNG 4S Fi BS VI; MODEL :2024 - TG04T 1603.
Cell: 9959401146
Polas Juice Point Lane, ZP Centre
Beside Sidhardha Hospitals,Khammam.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మణుగూరు టౌన్, అక్టోబర్ 15: ప్రభుత్వం అందిస్తునన సంక్షేమ పథకాలను ప్రతీ అధికారి గ్రామస్థాయిలో తీసుకెళ్లి ప్రజలకు అందే విధంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ.1.80 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 12 అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్షించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ ద్వారా గిరిజనుల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావ్, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కలెక్టర్ జితేశ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన జర్నలిస్టులు

మణుగూరు టౌన్, అక్టోబర్ 15: టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షుడు పూజారి చందు ఆధ్వర్యంలో వేర్వేరుగా జర్నలిస్టులు మంగళవారం పినపాక నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కృష్ణమోహన్, పాషా, భీముని, సత్యనారాయణ, అక్కినపల్లి సత్యనారాయణ, స్టాలిన్, మారాసు సుధీర్, కునుకు రమేష్, పులిపాటి పాపారావు పాల్గొన్నారు.

ఈఎస్ఐ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

బూర్గంపహాడ్, అక్టోబర్ 15: కార్మికుల ఆరోగ్య ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని సారపాకలో ఈఎస్ఐ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఐటీసీ గుర్తింపు సంఘం (టీఎన్‌టీయూసీ) నాయకులు మండల పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు కనకమేడల హరిప్రసాద్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, టీడీపీ మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వరరావు, కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి సన్మానం

టేకులపల్లి, అక్టోబర్ 15: మండల కేంద్రం మీదుగా వెళ్తున్న మంత్రి పొంగులేటిని మండల నాయకులు కలిసి టేకులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మంత్రిని సన్మానించారు.

కేటీపీఎస్ ఆసుపత్రి ఎదుట కార్మికుల ధర్నా

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15: వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన కార్మికుడి పట్ల ఆసుపత్రి వర్గాలు అనుచితంగా ప్రవర్తించడంతో కార్మికులు ఆసుపత్రి ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఉన్నాతాధికారులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. పూర్తి వివరాలు.. కేటీపీఎస్ కర్మాగారంలో జేపీఏగా పనిచేస్తున్న పద్మారావు అనే కార్మికుడికి ఛాతి నొప్పి రావడంతో సహచర కార్మికులు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకొచ్చారు. చికిత్స చేయడంలో జాప్యం చేస్తూ.. అక్కడి సిబ్బంది, వైద్యురాలు ఆసుపత్రికి వచ్చిన వారిపట్ల అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తూ కార్మికులు ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న సీఈ ప్రభాకర్‌రావు ఆసుపత్రికి వచ్చి వివరాలు తెలుసుకుని సిబ్బంది పట్ల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనితో వివాదం సద్దుమణిగింది.

సింగరేణి స్థలం ఆక్రమణ

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 15: సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్, ఏరియా సరిహద్దుల్లో ఉన్న సింగరేణి స్థలాన్ని కార్పొరేట్ మెయిన్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగి ఆక్రమించారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ఏరియాలో ఎవరూ ఎలాంటి ఆక్రమణలు చేపట్టకూడదని ఏరియా ఎస్అండ్‌పీసీ, కార్పొరేట్ ఏరియా ఎస్అండ్‌పీసీ, ఎస్టేట్ అధికారు లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అడ్డుకుంటున్నా రు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మె యిన్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఆ స్థలాన్ని ఆక్రమించి తన ఆధీనంలో ఉంచుకొని ఒక పాన్‌షాప్ డబ్బా ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు విచారించి డబ్బా తొలగించి సింగరేణి స్థలాలను కాపాడాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరుతున్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 15: నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. మంగళవారం ఇల్లెందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని దామగుం డం రాడార్ స్టేషన్ ప్రారంభోత్సం సందర్భంగా ముందస్తుగా ప్రజాసంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్లో నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గౌని నాగేశ్వరరావు, తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 15: విద్యారంగ సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలని, లేని పక్షంలో ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని విద్యార్థి సంఘ నాయకులు హెచ్చరించారు. మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు మాట్లాడారు. కాంపాటి పృథ్వీ, శివ ప్రశాంత్, సాయికుమార్, రామ్‌చరణ్, ఉపేందర్, వరలక్ష్మి, ముకుందారెడ్డి, నరసింహారావు, రవికుమార్ పాల్గొన్నారు.

నూతన ఓసీతో ఇల్లెందుకు పూర్వవైభవం

ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్

మాట్లాడుతున్న ఏరియా జీఎం జాన్ ఆనంద్

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 15: నూతనంగా ఏర్పడబోయే జేకే ఓసీతో ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం వస్తుందని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. జీఎం కార్యాలయంలో మంగళవారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేకే ఓసీ, 21 ఇంక్లైన్ ఏరియాలను కలుపుతూ ఏర్పాటు కాబోయే నూతన జేకే బొగ్గుగని ఓసీ 151.85 హెక్టార్లలో అటవీ భూమికి సూత్రప్రాయంగా అనుమతినిస్తూ కేంద్రపర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ వారు ఉత్తర్వులు జారీ చేశారు. ఓసీ ఏర్పాటు అయితే ఇల్లెందు ఏరియా ఉద్యోగులు స్థానచలనం లేకుండా ఇక్కడే ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుంది. 12 సంవత్సరాల పాటు కాల పరిమితి ఓసీకి ఉందన్నారు. ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం తెచ్చేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం చేస్తున్న కృషిని ప్రజలు మరువలేరన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

సింగరేణి ఉద్యోగుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం వైసీవోఏ క్లబ్, 24 ఏరియా, సింగరేణి స్కూల్ గ్రౌండ్‌లో కంపెనీస్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా ఒలింపిక్ జెండా ఎగురవేసి 6 రీజియన్ నుంచి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. శివప్రసాద్, జీవీ మోహన్‌రావు, నజీర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సాయి స్వరూప్, అజయ్, రమేష్‌సింగ్ పాల్గొన్నారు.

వరి పొలాల్లో శాస్త్రవేత్తల బృందం క్షేత్ర సందర్శన

దుమ్ముగూడెం, అక్టోబర్ 15: మండలంలో వరి సాగు చేసిన రైతుల పొలాల్లో ఎండాకు తెగులు సోకడంతో ఆ పొలాలను శాస్త్రవేత్తల బృందం మంగళవారం సందర్శించి తెగుళ్లకు సంబంధించి రైతులకు పలు సూచనలు చేసింది. మండలంలోని రేగుబల్లి, చిన్ననల్లబెల్లి, పెద్ద నల్లబెల్లి గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ప్రోగ్రాం కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో క్షేత్రసందర్శన చేశారు. వరిలో బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశిస్తే ఆకు చివరి నుంచి గోధుమ రంగులో మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు చివరి నుంచి ఎండిపోతుందన్నారు. ఎండాకు తెగులు సోకిన వరి పొలాల్లో వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులు మార్చి మార్చి పిచికారీ చేయాలని, పిచికారీ సమయంలో దుబ్బు కూడా బాగా తడిచేలా పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆర్ శ్రీనివాసరావు, బీ శివ, వ్యవసాయ సహాయ సంచాలకులు బీ సుధాకర్‌రావు, మండల వ్యవసాయాధికారి నవీన్‌కుమార్, ఏఈవోలు హసీనా, బాలాజీ, వినీల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

గుండాల, అక్టోబర్ 15: కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాలతో గద్దెనెక్కి నేటి వరకు రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్ ప్రభుత్వాన్ని అన్నారు. మంగళవారం గుండాలలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ జన సమితి నాయకుడు గోపగాని శంకర్‌రావు కాంగ్రెస్ పాలనను కొనియాడుతూ జనసమితి పార్టీని కాపాడుకోవాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రొఫెసర్ కోదండ రాంకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చే వరకు సామాజిక తెలంగాణ వచ్చినట్లు భ్రమలో జీవిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఇంత వరకు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.

డీఎస్సీ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపాలి

చండ్రుగొండ, అక్టోబర్ 15: డీఎస్సీలో నూరుశాతం బీఈడీ అభ్యర్థులతో స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని బీఈడీ నిరుద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు 70 శాతం ప్రమోషన్ల ద్వారా 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల బీఈడీ విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. త్వరలో నిరుద్యోగులతో కలిసి పోరాటాలు చేస్తామని తెలిపారు.

కల్లోజి కుటుంబానికి పరామర్శ

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 15: టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు, పాత్రికేయుడు కల్లోజి శ్రీనివాస్ తల్లి జయమ్మ ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, కొత్తగూడెం అధ్యక్షుడు చింతలచెర్వు గెర్షోమ్ హేమచంద్రాపురంలోని ఆయన నివాసానికి వెళ్లి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లోజి శ్రీనివాస్‌తో పాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పోస్టర్ ఆవిష్కరణ

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15: ఈ నెల 17న వరంగల్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నా వాల్ పోస్టర్‌ను ఆ యూనియన్ నాయకులు మంగళవారం పట్టణంలోని కార్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో కేటీపీఎస్ జాక్ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, ప్రముఖులు తోట త్రినాథ్, రమేష్, సాయి పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా విజయ

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 15: మండల ప్రజా పరిషత్ ప్రత్యేకాధికారిగా కె. విజయ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విజయను ఇల్లెందు మండల ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబర్ 15: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్

రామయ్య సన్నిధిలో శివసేనారెడ్డి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించగా తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో బోగాల శ్రీనివాసరెడ్డి, అరికెల తిరుపతిరావు, జీవీ రామిరెడ్డి (జిమ్‌రెడ్డి), కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు సత్కారం

దాతలకు ప్రసాదాలు అందజేస్తున్న ఆలయ ఈవో రమాదేవి

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి అనునిత్యం విరాళాల రూపంలో సహకారం అందిస్తూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న దాతలకు ఆలయ ఈవో రమాదేవి మంగళవారం సత్కరించి దేవస్థానం తరపున వారికి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఎలాంటి సమస్యలున్నా మా దృష్టికి తీసుకురండి

మాట్లాడుతున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15: ఎలాంటి సమస్యలు ఉన్నా సిబ్బంది మా దృష్టికి తీసుకొని రావాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావొద్దని, తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎస్పీ కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇటీవల జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధించాయని, క్షణికావేశానికి లోనై తమ కుటుంబాల గురించి ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌కు సన్మానం

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 15: సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ సందర్భంగా కొత్తగూడెం చేరుకున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ జిల్లా చైర్మన్ డాక్టర్ యుగంధర్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ మహీధర్, కోశాధికారి రాసపల్లి రాజేందర్ ప్రసాద్, జిల్లా వాలీబాల్ బాధ్యులు వై.వెంకటేశ్వరరావు శాలువతో సత్కరించారు.

క్రీడాప్రాంగణంలో వసతులు ఏర్పాటు చేయాలి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15: మున్సిపాలిటిలోని శ్రీనివాస కాలనీ వద్ద క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి మంగళవారం సందర్శించారు. టెన్నీస్, ఆర్చరీ కోర్టు లను పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో వాకింగ్ , రన్నింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్‌తో పాటు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో పరంధామరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, యుగందర్ రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, మహీధర్ పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

భద్రాచలం, అక్టోబర్ 15: భద్రాచలం పశువైద్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా పశువైద్యాధికారి పురంధర్ మంగళవారం ప్రారంభించారు. మంగళవారం నుంచి నవంబర్ 14వ తేదీ వరకు గ్రామాల్లో పశువైద్య సిబ్బంది ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మందుపాతరలు నిర్వీర్యం

చర్ల, అక్టోబర్ 15: భద్రతా బలగాలే లక్ష్యంగా తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దు చర్ల మండలం పూసుగుప్ప అడవుల్లో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను సీఆర్‌పీఎఫ్ బలగాలు సోమవారం కనుగొని నిర్వీర్యం చేశారు. మావోయిస్టుల ఏరివేత కోసం సీఆర్‌పీఎఫ్ బలగాలు తెలంగాణ సరిహద్దు అడవులను జల్లెడ పడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తిస్తూ వాటిని అక్కడికక్కడే నిర్వీర్యం చేస్తున్నారు. అడవులను జల్లెడ పడుతున్న క్రమంలో ఎవరికీ అనుమానం రాకుండా బీరు బాటిళ్లలో అమర్చిన పేలుడు పదార్థాలను గుర్తించి నిర్వీర్యం చేశారు. మరో రెండు మందుపాతరలను గుర్తించిన బాంబ్ స్క్వాడ్ తనిఖీ బృందం వాటిని కూడా నిర్వీర్యం చేసింది.

ఇసుక లారీని ఢీకొట్టిన బైక్

ఇద్దరు విద్యార్థులు దుర్మరణం
మరో విద్యార్థికి తీవ్ర గాయాలు

మురళీకృష్ణ (ఫైల్)

రేవంత్‌రాజు (ఫైల్)

చర్ల, అక్టోబర్ 15: ఇసుక లోడుతో వెళ్తున్న లారీని బైక్ ఢీకొనడంతో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మ రో విద్యార్థికి తీవ్ర గా యాలయ్యాయి. ఈ ఘ టన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సుబ్బంపేట సమీపంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. వివరా లు ఇలా ఉన్నాయి. చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయంలో 10వ తరగతి చదువుతున్న ఎంబడి మురళీకృష్ణ(16), చింతలపూడి రేవంత్‌రాజు (15), షేక్ యాకూబ్‌లు మంగళవారం ద్విచక్ర వాహనంపై చర్ల నుంచి ఎదిరగుట్టలకు వెళ్లారు. తిరిగి వెంకటాపురం వైపు వస్తూ ఇసుక లోడుతో వెళ్తున్న లారీని ఢీకొట్టారు. దీంతో మురళీకృష్ణ, రేవంత్‌రాజు అక్కడికక్కడే మృతిచెందారు. షేక్ యాకూబ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. యాకూబ్‌ను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు. మురళీకృష్ణ, రేవంత్ రాజు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి భద్రాచలం ఏరియా అసుపత్రికి తరలించా రు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

12.5 కిలోల గంజాయి పట్టివేత

భద్రాచలం, అక్టోబర్ 15: ద్విచక్రవాహనంపై అక్రమంగా తరలిస్తున్న 12.540 కిలోల ఎండుగంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు రూట్‌వాచ్ తనిఖీలు నిర్వహిస్తున్న ఆర్‌టీపీ చెక్‌పోస్టు వద్ద అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు వాహనంపై కనిపించడంతో వారిని తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంలో 12.540 కిలోల ఎండుగంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మణుగూరు టౌన్, అక్టోబర్ 15: మణుగూరు ఇసుక బంకర్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో గాయాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. మణుగూరుకు చెందిన మునగాల రవికుమార్ పనినిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఇసుక బంకర్ వద్దకు రాగానే అదుపుతప్పి కిందపడడంతో తలకు బలమైన గాయమైంది. క్షతగాత్రుడిని భద్రాచలం ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం ఖమ్మం తీసుకెళ్లాలని సూచించారు. ఖమ్మం తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.

అమ్మవారి ఆలయంలో చోరీ

మణుగూరు టౌన్, అక్టోబర్ 15: పట్టణంలోని లారీ యూనియన్ ఆఫీస్ సమీపంలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు అమ్మవారి హుండీ పగులగొట్టి కానుకలను దోచుకెళ్లారు. ఈ ఘటనపై అర్చకుగా ఫిర్యాదు మేరకు మణుగూరు సీఐ సోమ సతీశ్‌కుమార్ కేసు నరమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక వాహనం పట్టివేత

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాన్ని రూరల్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. మండలంలోని రంగాపురం వద్ద పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. రవాణాకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పాల్వంచలోని లక్ష్మీదేవిపల్లికి చెందిన కిరణ్‌సింగ్ వాహనంలో ఇసుక తీసుకెళ్తున్నాడు. అతని వద్ద ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కిన్నెరసాని రూర ల్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 15: పట్టణ పరిధిలోని మంగళవారం సాయంత్రం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బూర్గంపాడు మండలం బుడ్డగూడేనికి చెందిన సోడే వీరయ్య (27) జేసీబీ డ్రైవర్‌గా, అదే గ్రామానికి చెందిన సోడే నరేష్ (30) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. వీరిద్దరూ దూరపు బంధువులు. మంగళవారం సాయం త్రం ఇద్దరూ ద్విచక్రవాహనంపై పాల్వంచ వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఇందిరా కాలనీ సమీపంలో డివైడర్‌కు ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నరేష్ అక్కడికక్కడే మృతి చెందగా, సారయ్య చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతిచెందాడు.

ఈ ఘటన జరిగిన కొద్ది సేపటికి ఇందిరా కాలనీ సమీపంలో డివైడర్ వద్ద రోడ్డు దాటుతుండగా బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందాడు. పట్టణంలో హమాలీగా పనిచేస్తున్న వేమన నాగరాజు(45) లక్ష్మీదేవిపల్లిలోని తన ఇంటికి వెళ్తున్నాడు. ఇందిరా కాలనీ వద్ద డివైడర్ క్రాస్ చేస్తుండగా పాల్వంచ నుంచి మణుగూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టిడంతో నాగరాజు అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యం

అశ్వారావుపేట, అక్టోబర్ 15: వివాహిత అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన నాగలక్ష్మీ అశ్వారావుపేటలోని కోనేరు బజార్‌కు చెందిన చేబ్రోలు అనిల్ బాబా పదేళ్ళ క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్ళిన నాగలక్ష్మీ తిరిగి రాలేదు. వివాహిత సోదరుడు రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యయాతి రాజు తెలిపారు.

వ్యక్తిపై బ్లేడుతో దాడి

రామవరం, అక్టోబరు 15: బ్లేడుతో వ్యక్తిపై దాడి చేసిన ఘటన మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఎస్‌బీఐ బ్యాంకులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రీ ఇంక్లైన్లో వాటర్ ప్లాంట్ నిర్వహించుకునే రెడ్డి రాజుల నరహరిపై అదే ప్రాంతానికి చెందిన కొంకటి సత్యానారాయణ బ్లేడుతో మెడపై దాడి చేసి గాయపర్చాడు. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది, వినియోగదారులు వెంటనే అంబులెన్స్‌లో కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించారు.